WWW.TELUGUJYOTHIDAILY.COM
www.epaperteluguyothidaily.com
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

జాతీయ దిన పత్రిక
అనుక్షణం జనం కోసం

విలేఖర్లు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు నియోజకవర్గాలు మండలాల వారీగా "తెలుగుజ్యోతి" జాతీయ దినపత్రిక కు రిపోర్టర్లు కావలెను
ఎటువంటి యాడ్ టార్గెట్లు లేవు,
క్యాలెండర్ టార్గెట్లు లేవు,
9700959506
www.telugujyothinews. com

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA

సంపుటి:01 సంచిక:170 ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ పేజీలు:04 తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 14-11-2025 వెల రూ.4.00

## చైనా కు ప్రత్యామ్నాయం తెలంగాణనే



### ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- ♦ భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్ అత్యుత్తమ గమ్యస్థానం అన్న సీఎం రేవంత్ రెడ్డి
- ♦ఢిల్లీలో జరిగిన యూఎస్-ఇండియా సదస్సులో తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- ♦చైనా ప్లస్ వన్ మోడల్‌కు తెలంగాణనే ప్రపంచ సమాధానం అని స్పష్టీకరణ

2

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికా-భారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో (USISPF) పాల్గొన్న సీఎం, "తెలంగాణ రైజింగ్ 2047" విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని

## లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం



- ♦ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం
- ♦ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం
- ♦కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

2

## ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

కాళోజీని కొనియాడిన కవిత



2

- ♦ప్రజాకవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి నేడు
- ♦ఆయనకు నివాళులర్పించిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత
- ♦అణచివేతను ఎదిరించిన గొప్ప తత్వం ఆయనదని ప్రశంస

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు



- ♦ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూడొద్దన్న ఒమర్ అబ్దుల్లా
- ♦ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో కశ్మీర్ ప్రజలపై వివక్ష వద్దని సూచన
- ♦అమాయకులను చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని వ్యాఖ్య

2

## వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ లో ఎన్నికలు



2

బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరదించే ప్రయత్నంలో భాగంగా మధ్యంతర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి ప్రథమార్ధంలో సాధారణ ఎన్నికలతో పాటే రిఫరెండం కూడా నిర్వహిస్తామని ప్రధాన పాలకుడు మహమ్మద్ యూనస్ గురువారం ప్రకటించారు. ఇస్లామిస్ట్ పార్టీల నుంచి తీవ్ర ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... "సాధారణ ఎన్నికలతో పాటే రిఫరెండం నిర్వహించడం వల్ల సంస్కరణల

## తెలంగాణలో 'బాల భరోసా'.. చిన్నారుల కోసం సరికొత్త పథకం



- ♦ఐదేళ్లలోపు చిన్నారుల కోసం 'బాల భరోసా' పథకం
- ♦రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది చిన్నారులకు ఉచిత వైద్య సేవలు
- ♦వివిధ అనారోగ్య సమస్యలకు శస్త్రచికిత్సలు సహా పూర్తిస్థాయి చికిత్స
- ♦ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధికి ఈ పథకం అనుసంధానం
- ♦వైద్య, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పథకం అమలు

2

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదేళ్లలోపు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా 'బాల భరోసా' అనే సరికొత్త పథకానికి

## నేడు ఉదయం 8 గంటలకు జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు

2

- ♦ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడి
- ♦58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతితో 42 టేబుళ్లను ఏర్పాటు చేశామన్న ఆర్వో
- ♦10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామన్న ఆర్వో కర్ణన్




జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు నేడు (శుక్రవారం) ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, అనుమతి

## గోదావరి కాలుష్యంపై హైకోర్టు ఆందోళన


పలు రాష్ట్రాలతో ముడిపడిన వ్యవహారమని న్యాయస్థానం వ్యాఖ్య
ఎన్జీటీలో పిటిషన్ వేసుకోవాలని సూచన

2




## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

2



- ♦మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున
- ♦ఇటీవల నాగార్జున కుటుంబానికి క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- ♦కొండా సురేఖ క్షమాపణతో కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున ఉపసంహరించుకున్నారు. అక్కినేని

## పగలు డాక్టర్.. సాయంత్రం 4 తర్వాత టెర్రరిస్ట్..

- ♦ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ షహీన్
- ♦జైషే మహమ్మద్ మహిళా విభాగానికి హెడ్‌గా నిఘా వర్గాల గుర్తింపు
- ♦సాయంత్రం 4 తర్వాతే తన 'అసలు పని' మొదలయ్యేదని వెల్లడి
- ♦దేశవ్యాప్తంగా 32 కార్లతో వరుస పేలుళ్లకు భారీ కుట్ర
- ♦టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్టు నిర్ధారణ

2



ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ సయీద్ పగలు వైద్యురాలిగా పనిచేస్తూ, సాయంత్రం కాగానే ఉగ్రవాద కార్యకలాపాల్లో మునిగి తేలేదని విచారణలో తేలింది. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు ఫరీదాబాద్‌లోని అల్-ఫలా మెడికల్ సైన్సెస్ కాలేజీలో తన ఉద్యోగం ముగిశాకే, తన 'అసలు పని' మొదలవుతుందని షహీన్ తరచూ చెప్పేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఎన్డీటీవీ కథనం ప్రకారం, షహీన్ ప్రవర్తన చాలా విచిత్రంగా ఉండేదని ఆమె సహోద్యోగి ఒకరు తెలిపారు. ఆమె ఎప్పుడూ తన వెంట ప్రార్థనలకు ఉపయోగించే తస్బీహ్ (జపమాల), హదీస్ పుస్తకాన్ని ఉంచుకునేదని, సంస్థ నిబంధనలను పాటించకుండా ఎవరికీ చెప్పకుండానే

ALL ARE CONTINUE 2 PAGE

## లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం

మొదటి పేజీ రువాయి

నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

మొదటి పేజీ రువాయి

ప్రజాకవి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయనకు ఘన నివాళులర్పించారు. కాళోజీ తెలంగాణ గడ్డ గర్వించదగ్గ కలం యోధుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. "ఒక్క సిరా చుక్క.. లక్ష మెదళ్లకు కదలిక అంటూ అక్షరాలను ఆయుధాలుగా చేసి, పాలకులపైకి ఎక్కుపెట్టిన తెలంగాణ తొలిపొద్దు కాళోజీ" అని కవిత తన పోస్టులో పేర్కొన్నారు. అణచివేత, అన్యాయం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా దానిని ధైర్యంగా ఎదిరించిన తత్వం ఆయనదని ప్రశంసించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం కాళోజీ చేసిన పోరాటాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. సామాన్య ప్రజల భాష, యాసలోనే వారి సమస్యలపై గళం విప్పి, తెలంగాణ విముక్తి కోసం నిరంతరం తపించిన మహనీయుడు కాళోజీ అని కవిత స్మరించుకున్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నివాళులు అర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా కాళోజీ అందించిన స్ఫూర్తిని పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

## పగలు డాక్టర్.. సాయంత్రం 4 తర్వాత టెర్రరిస్ట్..

మొదటి పేజీ రువాయి

తరచూ బయటకు వెళ్లిపోయేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో సదరు విద్యాసంస్థ, షహీన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ మహిళా విభాగానికి షహీన్ హెడ్‌గా పనిచేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. లక్నో నివాసి అయిన షహీన్‌ను సోమవారం అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే, ఉమర్ మహమ్మద్ అనే మరో ఉగ్రవాది ఎర్రకోట వద్ద పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారుతో ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గతంలో షహీన్ కాన్పూర్ మెడికల్ కాలేజీ, కన్నౌజ్ మెడికల్ కాలేజీలలో ఫార్మాకాలజీ విభాగాధిపతిగా కూడా పనిచేసింది. ఈ కేసులో షహీన్‌కు ముందే డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్‌లను అరెస్ట్ చేయడం 'వైట్ కాలర్ టెర్రరిజం' కోణాన్ని తెరపైకి తెచ్చింది. ఉగ్రకుట్రకు ఉపయోగించిన రెండు కార్లను షహీన్ పేరు మీదే గుర్తించారు. అసాల్ట్ రైఫిల్, బుల్లెట్లు లభించిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారును షకీల్ వాడగా, బాంబు డెలివరీ కోసం సిద్ధం చేసిన మారుతీ బ్రెజాను షహీన్ స్వయంగా నడిపేదని అధికారులు తెలిపారు. దేశ రాజధాని సహా పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు ఈ ముఠా భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏకంగా 32 కార్లను సిద్ధం చేసినట్లు సమాచారం. బుధవారం మరో ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల రవాణాకు దీన్ని వాడినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి.

## వచ్చే ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ లో ఎన్నికలు

మొదటి పేజీ రువాయి

లక్ష్యాలకు ఎలాంటి ఆటంకం ఉండదు. పైగా, ఇది ఎన్నికల ప్రక్రియను మరింత పండుగ వాతావరణంలో జరిపేందుకు, ఖర్చు తగ్గించేందుకు దోహదపడుతుంది" అని వివరించారు. రిఫరెండం నిర్వహణకు అవసరమైన చట్టాన్ని త్వరలోనే రూపొందిస్తామని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు. 'జూలై చార్టర్'లో ప్రతిపాదించిన రాజ్యాంగ సంస్కరణలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అయితే, ఈ ప్రకటన వెనుక ఇస్లామిస్ట్ పార్టీల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతోంది. 'జూలై చార్టర్'కు చట్టబద్ధమైన గుర్తింపు ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీల్లేదని ఎనిమిది ఇస్లామిస్ట్ పార్టీలు మంగళవారమే ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఎన్నికలకు ముందే రిఫరెండం నిర్వహించాలనే తమ డిమాండ్‌ను పునరుద్ఘాటించాయి. జమాత్-ఎ-ఇస్లామీ, ఇస్లామీ ఆందోళన్ వంటి పార్టీలు ఇందులో ఉన్నాయి. ఢాకాలోని పల్టన్ కూడలిలో జరిగిన ఓ ర్యాలీలో ఈ పార్టీల నేతలు మాట్లాడుతూ.. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మహమ్మద్ యూనస్ అధికారిక నివాసాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో 'బాల భరోసా'..

### చిన్నారుల కోసం సరికొత్త పథకం

మొదటి పేజీ రువాయి

శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సుమారు 8 లక్షల మంది చిన్నారులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. వీరిలో కొందరు రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతుండగా, మరికొందరు వినికిడి, దృష్టి లోపాలు, వయసుకు తగిన ఎదుగుదల లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇలా గుర్తించిన చిన్నారులందరికీ అండగా నిలిచేందుకే ప్రభుత్వం 'బాల భరోసా' పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద వైకల్యంతో బాధపడే చిన్నారులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. వినికిడి లోపం ఉన్నవారికి అవసరమైన పరికరాలను అందిస్తారు. దీంతో పాటు ఇతర వైద్య సేవలను కూడా పూర్తిగా ఉచితంగా కల్పిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ఈ పథకాన్ని పర్యవేక్షించనున్నాయి. 'బాల భరోసా' పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం దీనిని ఆరోగ్యశ్రీకి అనుసంధానించాలని నిర్ణయించింది. ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులుంటే, వాటి చికిత్స ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమాన్ని (ఆర్‌బీఎస్‌కే) కూడా ఈ పథకంలో విలీనం చేయనున్నారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తెలంగాణ సర్కార్ ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా ప్రతి చిన్నారి వైద్య చరిత్ర, వారికి అందిస్తున్న చికిత్స, దాని పురోగతిని ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తారు. ఈ బృహత్తర పథకం విజయవంతమైతే, రాష్ట్రంలోని లక్షలాది మంది చిన్నారులకు చిన్న వయసులోనే మెరుగైన వైద్యం అంది, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి బలమైన పునాది పడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## నేడు ఉదయం 8 గంటలకు జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు

మొదటి పేజీ రువాయి

ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని రిటర్నింగ్ ఆఫీసర్ కర్ణన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మంగళవారం ముగిసింది. రేపు ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్వో కర్ణన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు. రేపు ఉదయం పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లను లెక్కిస్తామని వెల్లడించారు. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తి చేస్తామని ఆర్వో కర్ణన్ తెలియజేశారు. కౌంటింగ్ కోసం మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఫలితాలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని, మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామని అన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అనుమతి ఉన్న వారు లెక్కింపు కేంద్రాల వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

మొదటి పేజీ రువాయి

అవకాశాలను వివరించారు. దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన "భారత్ ఫ్యూచర్ సిటీ" దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులతో పాటు "చైనా ప్లస్ వన్" మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి," అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే "తెలంగాణ రైజింగ్" గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని USISPF అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

## కశ్మీరీ ముస్లింలు అందరూ ఉగ్రవాదులు కారు

మొదటి పేజీ రువాయి

ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు చెందిన వారిపై, ముఖ్యంగా కశ్మీరీ ముస్లింలపై వివక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుంది" అని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అయితే విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, "గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారు" అని అన్నారు. అదే సమయంలో, ఈ ఘటనలో భద్రతా వైఫల్యం జరిగిందని ఒమర్ అబ్దుల్లా పరోక్షంగా ఆరోపించారు. "ఈ పేలుడుతో సంబంధం ఉన్న ఓ డాక్టర్‌ను గతంలో ఉద్యోగం నుంచి తొలగించినట్లు తెలిసింది. ఆ తర్వాత అతనిపై ఎలాంటి విచారణ జరిపారనే విషయం నన్ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అతనిపై ప్రాసిక్యూషన్ ఎందుకు చేపట్టలేదు?" అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని, ఇకముందు కూడా సహకరిస్తామని ఆయన తెలిపారు.

## గోదావరి కాలుష్యంపై హైకోర్టు ఆందోళన

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, నవంబర్ 12: గోదావరి జలాలు కలుషితం కావడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. మున్సిపాలిటీల నుంచి వచ్చే మురుగునీరుతోపాటు పరిశ్రమల నుంచి వెలువడుతున్న ఘన, రసాయన వ్యర్థాలు ఈ కాలుష్యానికి కారకాలని పేర్కొంది. వానకాలంలో ఘన వ్యర్థాలు నీటితోపాటు ప్రవహించి గోదావరిలో కలిసి కలుషితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలోని సమస్య మాత్రమే కాదని, గోదావరి పరీవాహక ప్రాంతమంతటా విస్తరించిందని పేర్కొంది. గోదావరి నది, దాని ఉప నదులు, వాగులు, కాలువలలోకి శుద్ధిచేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలను విడుదల చేయడాన్ని అరికట్టేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీచేయాలని కోరుతూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం దౌడేపల్లికి చెందిన ఆకుల సంపత్‌కుమార్ పిల్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. నది పరీవాహకం వెంట మురుగునీటి శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కాలుష్యనియంత్రణ మండలిని ఆదేశించాలని కోరారు. కాలుష్య నియంత్రణ మండలి తరఫు న్యాయవాది వాదిస్తూ.. గోదావరి కాలుష్య నియంత్రణకు తమ బోర్డు పరిశీలన చేస్తున్నదని చెప్పారు. ఎన్జీటీలో పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచిస్తూ.. పిల్‌పై విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించింది.

## మంత్రి కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

మొదటి పేజీ రువాయి

నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ బుధవారం ఎక్స్‌లో పోస్టు చేసిన విషయం తెలిసిందే. అందులో నాగార్జున కుటుంబానికి కొండా సురేఖ క్షమాపణ చెప్పారు.

నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాను : అక్కినేని నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదని కొండా సురేఖ తెలిపారు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని తన ఉద్దేశం కాదని చెప్పారు. అక్కినేని నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నానని అన్నారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసును ఉపసంహరించుకుంటున్నట్టు అక్కినేని నాగార్జున తెలిపారు.

కొండా సురేఖ ఏం వ్యాఖ్యలు చేశారంటే? : 2024 సంవత్సరం అక్టోబరు 2 హైదరాబాద్?లోని లంగర్?హౌస్?లో కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ బీఆర్?ఎస్? నేత, మాజీ మంత్రి కేటీఆర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్? మంత్రిగా ఉన్న టైంలో అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. నాగ చైతన్య-సమంత విడిపోవడానికి కారణం కేటీఆర్? కారణమని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో ఫోన్? ట్యాపింగ్? ద్వారా అందరినీ ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. హీరోయిన్స్? తొందరగా వివాహాలు చేసుకుని, సినిమాలు విడిచి వెళ్లిపోవడానికి కేటీఆర్?నే కారణమని వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై స్పందించిన సినీ నటి సమంత అప్పుడే ఎక్స్? వేదికగా స్పందించి తన విడాకులు వ్యక్తిగత విషయమని వివరించారు. ఈ మాటలపై సమంతకి కొండా సురేఖ క్షమాణలు కూడా చెప్పారు.


మంత్రి కొండా సురేఖపై నాగార్జున పరువు నష్టం దావా : ఆ తరువాత తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అక్కినేని నాగార్జున గతంలో నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. కొండా సురేఖపై క్రిమినల్? పరువు నష్టం దావా వేశారు. ఆమె తమ ఫ్యామిలీ ప్రతిష్ఠ, గౌరవాన్ని దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అక్కినేని నాగార్జున గతంలో ఫైల్? చేసిన పిటిషన్?లో కోరారు. ఈ పిటిషన్?పై విచారణ చేపట్టిన నాంపల్లి కోర్టు మంత్రికి నోటీసులు జారీ చేసింది. తాజాగా నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై కొండా సురేఖ ఉపసహరించుకుంటున్నానని ఎక్స్? వేదికగా పోస్టు చేశారు. ఇవాళ నాగార్జున పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ వివాదానికి తెరపడినట్లేనని అంతా భావిస్తున్నారు.

## వర్సిటీలలో ఎన్నికలు నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్



**తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి నవంబర్ 13:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు రాజకీయ చైతన్యం కావాలని ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా చేసిన ప్రకటనకు అనుగుణంగా యూనివర్సిటీలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జెఎం లింగ్డో కమిటీ చెప్పిన విధంగా రాష్ట్రంలోని స్టేట్ యూనివర్సిటీలతో పాటు అన్ని విద్యాసంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లలో స్కూల్ పార్లమెంటు ఎన్నికలు జరుపుతోందని, అదే విధంగా ఇక్కడ కూడా స్కూళ్లకు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు.

## అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు...



**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి నవంబర్ 13:**
గురువారం రోజు లింగంపల్లి వాస్తవ్యులు పిల్లి అనిల్ కుమార్ 18వ మహా పడిపూజ పురస్కరించుకొని వారి నివాసంలో ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి భజన పాటలతో భక్తుల పారవశ్యం తో ఆహ్లాదకరమైన వీనుల ఇంపైన సంగీతంతో ముగిసింది. పిల్లి అనిల్ కుమార్ వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల దారులు గుర్ల తిరుమలేష్ , పవన్ గౌడ్, శేఖర్, సుమన్ గౌడ్, నరేందర్ గౌడ్, వడ్డే శ్రీనివాస్, నరసింహ గౌడ్.. తదితరులు పాల్గొన్నారు

## భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం.. ఢిల్లీలో పేలుడు వేళ పాక్ మంత్రి సంచలన ప్రకటన

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్, పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో.. రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామంటూ ప్రకటించారు.ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.కాగా,పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవరణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. 36 మంది గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి బాంబు దాడికి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ బాధ్యత వహించింది. అయితే, ఈ దాడి విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌ను దోషిగా చూపే ప్రయత్నం చేశారు. ఈ దాడి వెనుక న్యూఢిల్లీ మద్దతు గ్రూపుల ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు.



# జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**తెలుగు జ్యోతి న్యూస్ కొండాపూర్ నవంబర్ 13:**
కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన డి. అక్షయ సుధీర్ కుమార్ గార్ల కుమారుడు, డి. కమలమ్మ %-% డి. జానయ్య (గోపులారం మాజీ ఉపసర్పంచ్) గార్ల మనుమడు డి. ప్రతీక్ జన్మదిన వేడుకలు ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ భవన్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్నం మాణిక్యం (డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్), చింతా సాయినాథ్ (బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, సంగారెడ్డి శాసనసభ్యుల తనయుడు), డా. రాజరత్నం (రిటైర్డ్ ప్రొఫెసర్, సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్), డా. సంగమేశ్వర్ (ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు), గౌరి శ్రీధర్ రెడ్డి (తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యుడు), డి. ప్రేమానందం (ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర నాయకుడు), ఎన్. బిక్షపతి (బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్), శ్రీ సాయి అన్న (సీడీసీ మాజీ డైరెక్టర్), జి. మల్లేశం యాదవ్ (మాజీ చైర్మన్, పసల్వాడి), కె. కృష్ణమూర్తి గారు (బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి) పాల్గొని ప్రతీక్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఏం. విటల్ (కొండాపూర్ మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు), భాస్కర్ (సంగారెడ్డి 36వ వార్డు మాజీ కౌన్సిలర్), పట్నం రత్నయ్య గారు (మాజీ సర్పంచ్), పి. ప్రకాశ్ గారు (మాజీ సర్పంచ్), ఏం. విజయలలిత గారు (మాజీ సర్పంచ్), జి. సతీష్ గారు (బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు), పట్నం రాజు, శ్యామ్ (జర్నలిస్టులు), శ్రీ సంజీవరెడ్డి, ఎం.డి. మోసిన్, జి. నవీన్, జి. శ్రీధర్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధువులు, స్నేహితులు, గోపులారం గ్రామస్థులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొని ప్రతీక్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు




## కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు

**తెలుగు జ్యోతి న్యూస్,నవంబర్13కూకట్పల్లి ప్రతినిధి ఎస్ఎం కుమార్**
అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళు తుందని టి పి సి సి ఉపాధ్యక్షుడు కూక ట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బేగంపేట డివిజన్లో బాలాజీ ప్రశాంత్ మనోహర్ లా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని గురువారం బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఎగుర వేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు .సిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు.గత టిఆర్ ఎస్ పాలనలో పేద ప్రజలకు ఒక్కరేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏకంగా పార్టీ కార్య కర్తలపై ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద మొత్తంలో వారసత్వం ఘగా వచ్చినా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి వెనుకంజ లేనేలేదన్నారు.ఈ కార్యక్రమంలో జైపాల్, నర్సింగ్ రావు, విశాల్,జ్ఞానేశ్వర్,దయానంద్,పర్వేజ్,అలీ,అరుణ్,మహేష్బాల కృష్ణ,అడ్డ,నసీర్,అత్తర్,రమాదేవి,ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.





## ట్రాన్స్ కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా కూకట్పల్లి అడ్డగుట్టకు చెందిన సునీత నియమితులయ్యారు.

**తెలుగు జ్యోతి న్యూస్,నవంబర్ 13కూకట్పల్లి ప్రతినిధి ఎస్ఎం కుమార్**
తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ట్రాన్స్ కో 1104 యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లిలోని అడ్డగుట్టకు చెందిన కమ్మిలి సునీత నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి.సాయిబాబా నుంచి సునీత నియామక పత్రాన్ని అందుకున్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా,ట్రాన్స్ కో ప్రెసిడెంట్ ఎం.తులసీరాం,వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు,అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం,సెక్రటరీ ఎన్.బాలకృష్ణకు సునీత కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రం లోని విధ్యుత్ కార్మికుల పక్షాన న్యాయ మైన సమస్యలపై గళమెత్తి పోరాడ టానికి గ్రేడ్ వన్ ఆర్టిజన్ గా మెట్రో వెస్ట్ సర్కిల్లో ఎస్.ఈ కార్యాలయంలో విధులు నిర్వ ర్తిస్తోన్న కమ్మిలి సునీతను 1104 యూని యన్ తరుపున ఉపాధ్యక్షురా లిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ...కార్మికుల తరు పున సంస్థ అభివృద్ధికి,ఉధ్యోగుల సంక్షే మం కోసం దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్టిసన్ సమస్యలపై పోరాటం చేస్తానని సునీత ప్రకటించారు.




## సెల్లార్లార్ లోని వైన్ షాపును తొలగించాలంటూ భాగ్యనగర్ కాలనీ అసోసియేషన్ మహిళలు ధర్నా చేపట్టారు


**తెలుగు జ్యోతి న్యూస్,నవంబర్ 13కూకట్పల్లి ప్రతినిధి ఎస్ఎం కుమార్**
భాగ్యనగర్ కాలనీలో వైన్ షాప్ ను తొల గించాలంటూ,మహాధర్నా కూకట్పల్లి భాగ్యనగర్ కాలనీలో ప్రధాన రహదారి లోని సెల్లార్లో ఉన్నటువంటి వైన్ షాపును తొలగించాలంటూ భాగ్యం కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసుల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మహా ధర్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని వాళ్లంతా గత 8 ఏళ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నామని ధర్నాకు వచ్చిన మహిళలు నినాదాలు చేస్తూ అక్కడి ప్రాంతవాసులు ఎదుర్కొం టున్న సమస్యలను తెలిపారు.కార్యక్ర మానికి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి పాల్గొని తోటి అసోసియేషన్ మహిళలతో పాటు సెల్లార్లో కొనసాగిస్తున్న మద్యం షాపును తక్షణమే తీసివేయాలని పెద్ద ఎత్తున ధర్నాకు పాల్పడ్డారు. వీరు చేస్తున్న వీరు చేస్తున్న ధర్నా సమంజసమైనదని అక్కడికి వచ్చిన అధికారులు మహిళలు చేసిన ధర్నాకు సానుకూలంగా స్పందించినట్లు కృష్ణకుమారి పాత్రికేయులతో ఈ విషయాలను తెలియజేశారు.




## డాగ్ స్క్వాడ్ బృందం తో రైల్వేస్టేషన్లో ముమ్మరంగా తనిఖీలు..

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :
సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీకాకుళం జిల్లా మరియు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వారి ఆదేశాల మేరకు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు తనిఖీలు ఆమదాలవలస రైల్వేస్టేషన్లో ఎస్ఐ బాలరాజు డాగ్ స్క్వాడ్ బృందం తో చేపట్టారు. అలాగే ఆమదాలవలస రైల్వే స్టేషన్ లో ఆమదాలవలస ఎస్సై బాలరాజు మరియు జీఅర్పీ ఎస్సై , ఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలను చేపట్టారు. ఎస్సై బాలరాజు నేతృత్వంలో స్టేషన్‌లో ప్రతి మూలనూ క్షుణ్ణంగా పరిశీలించారు. ?ప్రయాణికుల లగేజీ బ్యాగులను తనిఖీ చేసి అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించిన అనంతరం వదిలేశారు. ప్రయాణికుల వెంట ఉన్న లగేజీ బ్యాగులు, పార్సిళ్లను మెటల్ డిటెక్టర్లు, ఇతర పరికరాల సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ?ముఖ్యంగా రైళ్లు రాకపోకలు సాగించే సమయాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ప్రయాణికులకు కొన్ని కీలక సూచనలు చేశారు. ప్రయాణికులు ఎవరైనా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు గానీ లేదా నేరుగా జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులకు లేదా అందుబాటులో రైల్వే అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజల సహకారం ఉంటేనే రైల్వే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ?ఈ తనిఖీల్లో





ఎస్సై బాలరాజు మరియు జీఅర్పీ ఎస్సై , ఆర్పీఎఫ్ సిబ్బంది. ఆమదాలవలస పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు జ్యోతి

## జనరల్ న్యూస్

శుక్రవారం
14-11-2025
www.telugujyothidaily.com



# బాల్య వివాహాల నిర్మూలన కై అవగాహన కార్యక్రమం..

**ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్..**



**తెలుగుజ్యోతి న్యూస్, శేరిలింగంపల్లి నవంబర్ 13:** పురాతన కాలం నుండి బాల్య వివాహం ఆచరించబడుతోంది, చిన్నపిల్లలు, టీనేజర్లు వారి శారీరక,మానసిక పరిపక్వతకు ముందే వివాహం చేసుకుంటారు. కొంతమంది తల్లిదండ్రులు బాల్య వివాహానికి అంగీకరించడానికి అనేక కారణాలు ఉన్నాయని ఐసిడిఎస్ సూపర్ వైజర్ కోమల బాయి శేరిలింగంపల్లి ఆదిత్య నగర్ సెక్టార్ తెలిపారు. మియాపూర్ డివిజన్ మక్తా మహబూబ్ పేట్ పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొన్ని కారణాలు ఆర్థిక అవసరం, వారి కుమార్తెలకు పురుషుల రక్షణ, పిల్లలను కనడం లేదా అణచివేసే సాంప్రదాయ విలువలు, నిబంధనలు కావచ్చు. యునిసెఫ్ ప్రకారం, బాల్య వివాహం అనేది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయి లేదా అబ్బాయి వివాహంగా నిర్వచించబడింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వివాహం చేసుకున్నట్లుగా భాగస్వామితో నివసించే అధికారిక వివాహాలు, అనధికారిక సంఘాలను సూచిస్తుంది. భారతదేశంలో, బాల్య వివాహ నిషేధ చట్టం, 2006 ప్రకారం.. ఒక పిల్లవాడిని "పురుషుడు ఇరవై ఒక్క సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి.స్త్రీ పద్దెనిమిది సంవత్సరాలు పూర్తి చేయని వ్యక్తి"గా నిర్వచించారు. చట్టబద్ధమైన వయస్సు పరిమితి కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మధ్య జరిగే ఏదైనా వివాహం చెల్లదని, చెల్లదని కూడా ఈ చట్టం ప్రకటిస్తుంది. మైనర్ల మధ్య బాల్య వివాహాలను అనుమతించడం లేదా నిర్వహించడం లేదా పెద్దలతో మైనర్లను వివాహం చేసుకోవడం వంటి వివిధ నేరాలకు కూడా ఈ చట్టం శిక్షలను అందిస్తుంది. అయినప్పటికీ, దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు ఇప్పటికీ విస్తృతంగా ఉన్నాయి. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార?ండ్, ఛత్తీస్ గఢ్, బీహార్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు వంటి రాష్ట్రాలు ఇప్పటికీ మహిళల సగటు వివాహ వయస్సు చట్టబద్ధమైన పద్దెనిమిది కంటే తక్కువగా ఉన్నాయి. బాల్యవివాహాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు కూడా అధిక జనాభా కలిగి ఉన్నాయి. భారతదేశంలో బాల్యవివాహాలు జనాభా నియంత్రణకు తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఎందుకంటే కౌమారదశలో ఉన్న వధువులకు అధిక సంతానోత్పత్తి, అనేక అవాంఛిత గర్భాలు ఉండే అవకాశం



ఉందన్నారు. ఈ కార్యక్రమం లోశేరిలింగంపల్లి ప్రాజెక్ట్ ఆదిత్య నగర్ సెక్టార్ ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కోమల్ బాయ్, జెడ్ పి ఏచ్ ఎస్ ఏచ్ ఏం, శ్రీకాంత్, భాగ్య రేఖ, టీచర్స్, ఐ సి పి ఎస్ సరస్వతి, అశ్రీత ఎన్ జి ఓస్ శ్వేత, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఘనంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వంశీ జన్మదిన వేడుకలు..

**తెలుగుజ్యోతి న్యూస్, మియాపూర్ నవంబర్ 13:** యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు మదమంచి నాగ వంశీ జన్మదినాన్ని పురస్కరించుకుని,మియాపూర్ పరిసర ప్రాంతాల్లో అన్నదానం, బెడ్‌షీట్ ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మానవ సేవే మాధవ సేవ" అనే మహోన్నత స్ఫూర్తితో ,ట్రస్ట్ సభ్యులు ప్రేమ, కరుణ, సేవా భావాలతో ముందుకు వచ్చి మియాపూర్ వివేకానంద ఆశ్రమంలో ఉన్న అనాథ పిల్లలు, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వితరణ చేయగా, నిరుపేదలు, ఫుట్‌పాత్‌లపై నిద్రించే ఆశ్రయం లేని వారికి బెడ్‌షీట్లు పంపిణీ చేశారు.అనంతరం కేక్ కటింగ్ వేడుకలను నిర్వహించి, పిల్లలతో ,వృద్ధులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమాలు పుట్టినరోజు వేడుకలకు మానవతా విలువల నూతన అర్థాన్ని ఇచ్చాయి. యలమంచి ఉదయ్ కిరణ్ సమాజ సేవను ఒక బాధ్యతగా కాకుండా,ఒక జీవన విధానంగా ఆచరిస్తున్నారు.తన ప్రేరణాత్మక నాయకత్వంలో ఈ ట్రస్ట్,అనాథలు, వృద్ధులు, విద్యార్థులు, నిరుపేదలు అనే భిన్న వర్గాల ప్రజలకు అన్నదానం, వస్త్రదానం, విద్యా సహాయం, వైద్య సహాయం వంటి కార్యక్రమాల ద్వారా మానవత్వానికి కొత్త దిశను చూపుతోంది.ట్రస్ట్ ప్రతి కార్యక్రమం ఒక స్ఫూర్తిదాయక సేవా యజ్ఞం లా నిలుస్తోంది అని తెలిపారు.ఈ కార్యక్రమాలలోమన్నేపల్లి సాంబశివరావు , యలమంచి ఉదయ్ కిరణ్ , మదమంచి వంశీ, సుబ్బు, గోకినేపల్లి రమేష్, ప్రవీణ్, రత్నచారి, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వసంతరావు, వినయ్, భార్గవ్, నాని కరి, నాగ సాయి తదితరులు సేవా స్ఫూర్తితో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.





# వైట్ బ్రెడ్‌ను తరచూ తింటున్నారా..? అయితే అది ఎంత అనారోగ్యకరమో తెలుసా..?

వైట్ బ్రెడ్‌ను సాధారణంగా చాలా మంది తరచూ తింటూనే ఉంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ఆలస్యం అవుతుందని చెప్పి బ్రెడ్ ఆమ్లెట్ చేసుకుని తింటారు. అలాగే బ్రెడ్‌తో పలు రకాల తీపి వంటకాలను సైతం చేసుకుంటారు. అయితే వైట్ బ్రెడ్‌ను తినడం మంచిదేనా..? అసలు దాన్ని దేంతో తయారు చేస్తారు..? దీన్ని తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి నష్టాలు ఉంటాయి..? అన్న వివరాలను వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. వైట్ బ్రెడ్‌ను చాలా మంది వాస్తవానికి ఆరోగ్యకరమైందని అనుకుంటారు. జ్వరం వచ్చినప్పుడు తేలిగ్గా జీర్ణమవుతుందని చెప్పి పాలలో వైట్ బ్రెడ్ ముంచుకుని తింటారు. అయితే వాస్తవానికి వైట్ బ్రెడ్ మన ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచిది కాదని అంటున్నారు. దీన్ని అతిగా తింటే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఇలా తయారు చేస్తారు..

వైట్ బ్రెడ్‌ను చాలా వరకు మైదా పిండితోనే తయారు చేస్తారు. మీరు బ్రెడ్ ప్యాకెట్‌పై అది దేనితో తయారైందో చూసి తెలుసుకోవచ్చు. గోధుమ పిండిని నేరుగా ఉపయోగించరు. దాన్ని బాగా రీఫైన్ చేసి అప్పుడు దాంతో బ్రెడ్ తయారు చేస్తారు. కొందరు పాలతో తయారు చేశామని చెప్పి మిల్క్ బ్రెడ్‌ను విక్రయిస్తున్నారు. కానీ అందులో పాల శాతం ఎంత ఉందో, పిండి శాతం ఎంత ఉందో కచ్చితంగా చూసి తెలుసుకోవాల్సి ఉంటుంది. వైట్ బ్రెడ్‌ను చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారం అని అనుకుంటారు. ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ తరచూ ఈ బ్రెడ్‌ను అసలు తినకూడదు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే మైదా పిండి లేదా రీఫైన్ చేయబడిన గోధుమ పిండి మనకు రోగాలను కలిగిస్తుంది.

పోషకాలు ఉండవు..

వైట్ బ్రెడ్‌లో సాధారణంగా పోషకాలు ఏమీ ఉండవు. ఒక వేళ ఉన్నా కూడా చాలా స్వల్ప మోతాదులో ఉంటాయి. వైట్ బ్రెడ్‌ను తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది టైప్ 2 దయాబెటిస్‌కు దారి తీస్తుంది. వైట్ బ్రెడ్ వల్ల మన శరీరానికి క్యాలరీలు అధికంగా లభిస్తాయి. ఇవన్నీ కొవ్వుగా మారి నిల్వ ఉంటాయి. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. ఇది ఇంకా ఇతర అనేక సమస్యలను కలగజేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే పిండిని ప్రాసెస్ చేసేందుకు గాను పొటాషియం బ్రోమేట్, అజోడి కార్బొనమైడ్, క్లోరిన్ డయాక్సైడ్ వంటి రసాయనాలను ఉపయోగిస్తారు. కనుక వైట్ బ్రెడ్ తినడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అలాంటి పిండితో తయారు చేసిన బ్రెడ్‌ను తింటే స్థూలకాయం బారిన పడతారు. దీంతో గుండె జబ్బులు, దయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి.

అనేక సమస్యలు..

వైట్ బ్రెడ్ గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా అధికంగా ఉంటుంది. దీన్ని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయి. కనుక దయాబెటిస్ ఉన్నవారికి ఈ బ్రెడ్ అసలు మంచిది కాదు. ఈ బ్రెడ్‌ను తరచూ తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే వైట్ బ్రెడ్‌కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ లేదా హోల్ గ్రెయిన్ బ్రెడ్ ను తింటే మంచిది. వీటిల్లో ఫైబర్‌తోపాటు పోషకాలు కాస్త ఎక్కువ శాతం ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కనుక ఇకపై బ్రెడ్‌ను తింటే వైట్ బ్రెడ్‌కు బదులుగా ఆయా బ్రెడ్‌లను తినడం మంచిది. దీని వల్ల రోగాల బారిన పడకుండా ఉంటారు.



# ఒకేషనల్ విద్యార్థుల క్షేత్రస్థాయిశిక్షణ పరిశీలన

## సీనియర్ ప్రిన్సిపాల్ బొమ్మాళి శ్యాంసుందర్



**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :** వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) ఎంతో ఉపయోగకరమని ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఓజేటీ జిల్లా కమిటీ కన్వీనర్ బి.శ్యాంసుందర్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీ హెచ్ డబ్ల్యూ, ఏం అండ్ టీ గ్రూపులకు చెందిన విద్యార్థులు పొందుతున్న క్షేత్రస్థాయి శిక్షణను జిల్లా కమిటీ సభ్యులు దుగ్గివలస రాంప్రసాద్, జే.రవిబాబుతో కలిసి పరిశీలించారు.ఇమ్మానుయేల్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ అధినేత, శిక్షకులు పొన్నాడ విజయ్ వివిధ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జొన్నవలసలో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో క్షేత్ర స్థాయి శిక్షణ పొందుతున్న ఎంపీ హెచ్ డబ్ల్యూ విద్యార్థుల ట్రైనింగ్ సరళిని పరిశీలించారు. జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి రేగ సురేష్ కుమార్ సూచనల మేరకు ఓజేటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యాపకులు, ప్రిన్సిపాల్ తెలిపారు.

# వైట్ బ్రెడ్‌ను తరచూ తింటున్నారా..?

*అయితే అది ఎంత అనారోగ్యకరమో తెలుసా..?*




వైట్ బ్రెడ్‌ను సాధారణంగా చాలా మంది తరచూ తింటూనే ఉంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ఆలస్యం అవుతుందని చెప్పి బ్రెడ్ ఆమ్లెట్ చేసుకుని తింటారు. అలాగే బ్రెడ్‌తో పలు రకాల తీపి వంటకాలను సైతం చేసుకుంటారు. అయితే వైట్ బ్రెడ్‌ను తినడం మంచిదేనా..? అసలు దాన్ని దేంతో తయారు చేస్తారు..? దీన్ని తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి నష్టాలు ఉంటాయి..? అన్న వివరాలను వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. వైట్ బ్రెడ్‌ను చాలా మంది వాస్తవానికి ఆరోగ్యకరమైందని అనుకుంటారు. జ్వరం వచ్చినప్పుడు తేలిగ్గా జీర్ణమవుతుందని చెప్పి పాలలో వైట్ బ్రెడ్ ముంచుకుని తింటారు. అయితే వాస్తవానికి వైట్ బ్రెడ్ మన ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచిది కాదని అంటున్నారు. దీన్ని అతిగా తింటే అనారోగ్యాల బారిన పడాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఇలా తయారు చేస్తారు..

వైట్ బ్రెడ్‌ను చాలా వరకు మైదా పిండితోనే తయారు చేస్తారు. మీరు బ్రెడ్ ప్యాకెట్‌పై అది దేనితో తయారైందో చూసి తెలుసుకోవచ్చు. గోధుమ పిండిని నేరుగా ఉపయోగించరు. దాన్ని బాగా రీఫైన్ చేసి అప్పుడు దాంతో బ్రెడ్ తయారు చేస్తారు. కొందరు పాలతో తయారు చేశామని చెప్పి మిల్క్ బ్రెడ్‌ను విక్రయిస్తున్నారు. కానీ అందులో పాల శాతం ఎంత ఉందో, పిండి శాతం ఎంత ఉందో కచ్చితంగా చూసి తెలుసుకోవాల్సి ఉంటుంది. వైట్ బ్రెడ్‌ను చాలా మంది ఆరోగ్యకరమైన ఆహారం అని అనుకుంటారు. ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. కానీ తరచూ ఈ బ్రెడ్‌ను అసలు తినకూడదు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే మైదా పిండి లేదా రీఫైన్ చేయబడిన గోధుమ పిండి మనకు రోగాలను కలిగిస్తుంది.

పోషకాలు ఉండవు..

వైట్ బ్రెడ్‌లో సాధారణంగా పోషకాలు ఏమీ ఉండవు. ఒక వేళ ఉన్నా కూడా చాలా స్వల్ప మోతాదులో ఉంటాయి. వైట్ బ్రెడ్‌ను తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది టైప్ 2 దయాబెటిస్‌కు దారి తీస్తుంది. వైట్ బ్రెడ్ వల్ల మన శరీరానికి క్యాలరీలు అధికంగా లభిస్తాయి. ఇవన్నీ కొవ్వుగా మారి నిల్వ ఉంటాయి. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. ఇది ఇంకా ఇతర అనేక సమస్యలను కలగజేస్తుంది. వైట్ బ్రెడ్ తయారీకి ఉపయోగించే పిండిని ప్రాసెస్ చేసేందుకు గాను పొటాషియం బ్రోమేట్, అజోడి కార్బొనమైడ్, క్లోరిన్ డయాక్సైడ్ వంటి రసాయనాలను ఉపయోగిస్తారు. కనుక వైట్ బ్రెడ్ తినడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. అలాంటి పిండితో తయారు చేసిన బ్రెడ్‌ను తింటే స్థూలకాయం బారిన పడతారు. దీంతో గుండె జబ్బులు, దయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి.

అనేక సమస్యలు..

వైట్ బ్రెడ్ గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా అధికంగా ఉంటుంది. దీన్ని తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరుగుతాయి. కనుక దయాబెటిస్ ఉన్నవారికి ఈ బ్రెడ్ అసలు మంచిది కాదు. ఈ బ్రెడ్‌ను తరచూ తింటే జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే వైట్ బ్రెడ్‌కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ లేదా హోల్ గ్రెయిన్ బ్రెడ్ ను తింటే మంచిది. వీటిల్లో ఫైబర్‌తోపాటు పోషకాలు కాస్త ఎక్కువ శాతం ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కనుక ఇకపై బ్రెడ్‌ను తింటే వైట్ బ్రెడ్‌కు బదులుగా ఆయా బ్రెడ్‌లను తినడం మంచిది. దీని వల్ల రోగాల బారిన పడకుండా ఉంటారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223